# ఔన్నత్యం

ఇంట్లో అడుగు పెడుతూనే "అబ్బాయి, వెళ్ళిన ఇంటర్వ్యూ గురించి ఏ మైనా చెప్పితగలడ్డాడా?" అడిగాడు ముకుందరావు ముక్కుపుటా లెగరేస్తూ. కోపంలో అతడి ముఖంకంద గడ్డలా మారింది.

"అడిగిన వాటికన్నీ సమాధానాలు చెప్పానన్నాడు. అయినా వాడు మాత్రం ఏం చేస్తాడు చెప్పండి. . . ఉద్యోగం ఇస్తే చెయ్యనన్నాడా? వాడి నలా కసురుకునే బదులు వాడి ప్రయత్నానికి మీరు కూడా సహకరించరాదూ?. . . "అన్నది జానకమ్మ కొడుకును వెనకేసు కొస్తూ.

"సువ్వనుకోగానే వాడికి ఉద్యోగం వేయించేయడానికి నేనేమన్నా మంత్రిగారి ననుకున్నావా?!" షర్టు విప్పి తీగమీద ఆరవేస్తూ ఆన్నాడు ముకుందరావు.

"ఉద్యోగం వేయించడానికి మంత్రి గారే కానక్కర్లేదు" అంది జానకిమూతి మూడు వంకరలు త్రిప్పుతూ.

"నా బోటి గుమస్తా కూడవేయించ గలడంటావ్. అంతేనా? . . . ఔనే నీకు ఉద్యోగాలు అంత లేలిగ్గా కనిపిస్తున్నాయి"

"ఆది కాదండి"

"ఏది కాదు, తొందరగా కాఫీ కలిపి పట్టుకురా. తలనెప్పిగా వుంది" వాలు కుర్చీ వాల్చుకున్నాడు ముకుందరావు.




"మీ తలనొప్పి ఎప్పుడూ వున్నదే గాని, కాస్త నా మాట వింటారా" అంటూ నట్టాలు దగ్గరకు తీసుకుని కూర్చుంది జానకమ్మ.

ఏమిటన్నట్లు భార్య వంక చూసాడు ముకుందరావు.

"మరేంలేదు మీ బాల్య మిత్రుడు శ్యామలరావు హైదరాబాదు లో ఆ ఫీసరుగా పనిచేస్తున్నాడని అ మధ్యనాతో అన్నారు. ఆయన వద్ద కెళ్ళి మనవాడి కేదైనా . . .

"అడగొచ్చు. ఐతే ప్రస్తుత నా స్థితి చూసి ఆదరి స్తాడో లేదోనని"

"చిననాటి స్నేహం చిర కాలం ఉంటుందటారు ఒక మారు వెళ్లి ప్రయ త్నిస్తే పోయిందేముంది? నాటికుచేలుడు శ్రీకృష్ణ భగవానుని నాశ్రయించి భోగభాగ్యాలు సమ కూర్చుకోలేదా! అడిగితే గాని అమ్మైనా పెట్టదంటారు" హితో పదేశం చేసింది జానకమ్మ.

భార్య మాటలలో ఎదో అంతరార్థం ఇమిడి వున్నట్లు గోచరించింది ముకుందరావుకి. "రేపే హైదరాబాదు వెళదాంసరేనా?"

భర్త మాటలకు అప్పుడే కొడుక్కి ఉద్యోగం దొరికిపోయినంతగా సంబరబడిపోయింది జానకమ్మ.

ట్రైను దిగుతూనే ఆటోవాడికి అడ్రస్ చెప్పి శ్యామలరావు బంగళాచేరుకున్నారు ముకుందరావు దంపతులు.

ఇల్లు ఎంతో అధునాతనంగా, ఆకర్షణీయంగా ఉంది ఇంటి చుట్టూ చక్కని గార్డెను, అందులో మల్లె, మరువం జాజి, బంతి, చామంతి రకరకాల పూలమొక్కలు తమ సౌరభాన్ని దశదిశలా విరజిమ్ముతున్నాయి. పోర్టికోలోఫియట్ కారుంది.

అతడి వైభవం చూసి ఆశ్చర్య పోయాడు ముకుందరావు. ఇద్దరూ చిన్నతనంలో ఒకే బెంచీ మీద కూర్చుని చదువుకున్నారు. ఇప్పుడు వాగిరువురి మధ్య ఎంత అంతరం? అంతా లలాటలిఖితం.

గేటు తీసుకుని లోపలకు వెళ్ళగా కనిపించాడు శ్యామలరావు.

తెల్లని మల్లెపువ్వు లాంటి పాలిస్టరు షర్టు ఫ్యాంటు మీద బ్లూ కలర్ కోటు ధరించాడు. నల్లని బాటా ఎక్స్‌క్లూజివ్ బూటు వేసుకున్నాడు.

అ ప్రయత్నంగా చేతులు జోడించారు ముకుందరావు దంపతులు.

"మీరు..."

శ్యామలరావు ప్రశ్నకి ముకుందరావు మొహం మాడిపోయింది మరుక్షణం తానెవరైనదీ గుర్తు చేసాడు.

"నాకు తెలిసినంతవరకు నాఫ్రెండ్స్‌సర్కిల్ లో ముకుందరావు పేరు గల వారెవరూలేరు"

శ్యామలరావు మాటలకి, అతడిని మ్రింగేసేటట్లు చూసింది జానకమ్మ. నడ మంత్రపు సిరిరాగానే కళ్ళు నెత్తి మీదకు పోతాయంటారు దీనినేకాబోలను కుంది. ఆనవసరంగా భర్తను రప్పించి అవమానానికి గురు చేసినందుకు ఎంతో బాధపడింది.

"ఇంతకు మీరే పని మీద వచ్చారో చెప్పనేలేదు" అడిగాడు శ్యామలరావు శిలా ప్రతిమల్లా నిలబడిపోయినముకుందరావు దంపతులనుద్దేశించి.

"వచ్చిన పని వాకిట్లోనే అయిపోయింది మరి మాకు సెలవిప్పించండి" అన్నాడు ముకుందరావు అతి కష్టం మీద.

"అలా అంటే నేనేం చెయ్యను?"

"మీరు మామిత్రులని భావించి మా వాడికేదైనా ఉద్యోగం వేయిస్తారేమోనన్న ఆశతో మీదరి కొచ్చాం. ఐతే నన్నిప్పుడు మీరు గుర్తించే స్థితిలోలేరు వస్తాం" భార్య చేయిపుచ్చుకుని వెనుదిరిగాడు ముకుందరావు.

"ఆగు"

గంభీరమైన శ్యామలరావు పిలుపుకు ఆశ్యర్యంగా చూసారు. ముకుందరావు దంపతులు. నా మాటలకు నువ్వేలా రియాక్టవుతావో చూడటానికలా నటించాను. స్నేహాన్ని అంత తొందరగామరచిపోయేటంతటి దౌర్భాగ్యుణ్ణి కాదు.

"శ్యామ్"

"టేక్ ఇట్ ఈజీ" అంటూ ముకుందరావుని కౌగలించుకున్నాడు శ్యామలరావు.

ముకుందరావు మనసిప్పుడు తేలిక పడింది.

వారిరువురి స్నేహాన్ని చూసిన జానకమ్మ నయనాలు వర్షించాయి.

"ఒరేయ్. నా కొడుక్కి ఉద్యోగం వేయిస్తావా? లేక తన్న మంటావా అని అడగడం మానేసి ఎవరినో క్రొత్తవారిని ప్రాధేయపడుతున్నట్లు ఏమిటామాటలు" అన్నాడు శ్యామలరావు.

"శ్యామ్, నువ్వు మారిపోయావను కున్నాను కాని మారలేదురా నా శ్యామ్ ఎప్పుడూ మారడు" తడబడుతున్నాయి ముకుందరావు మాటలు.

" నీ సుపుత్రుడికి ఏదో ఒక ఉద్యోగం వేయించే పూచి నాది. సరేనా? నారాయణా! వీళ్ళకు స్నానానికి నీళ్ళు సిద్ధం చెయ్యి. మీరిక్కడ ఏమీ మొగమాట పడకండి. ఫీల్ ఇట్ యువర్ హోమ్ ఇప్పుడే వస్తాను టైమ్‌పాస్‌కి వేడి వేడి ఫల్లీలు" అంటూ నవ్వి వెళ్ళిపోయాడు శ్యామలరావు.

"నేను చెప్పలా జానకీ శ్యామ్ తప్పకుండా మన వేణుకి ఉద్యోగం వేయిస్తాడని" అన్నాడు ముకుందరావు భార్య వైపు తిరిగి.

"ఔనూ. . . మీ స్నేహితుడు బయటకు వెళుతూ టైమ్‌పాస్‌కి వేడి వేడి ఫల్లీలంటాడేమిటి? వేపకాయంత వెర్రిగాని వుందా " ఉండబట్టలేక మనసు లోని సందేహాన్ని బయట పెట్టింది జానకమ్మ.

"ఒకప్పుడు నేను వాడికిచ్చిన సలహా అది వాడి పాలిట అది బ్రహ్మా స్త్రంలా పని చేసింది" "ఫల్లీల సలహా ఏమిటండి" అర్ధంగాక అయోమయంగా చూసింది జానకమ్మ.

"చెప్తాను ఇలా కూర్చో నేను శ్యామ్ ఒకే దగ్గర చదువు కున్నామన్న సంగతి నీకుతెలుసు. నేను యస్ యస్. సి. దగ్గరే పుల్‌స్టాప్ పెడితే వాడు డిగ్రీ వరకు చదివాడు

చదువైన తరువాత చాలా ఉద్యోగాలకు ధరఖాస్తులు పడేసాడు ఒకసారి ఏదో ఆఫీసరు పోస్టుకి ఇంటర్వ్యూకి రమ్మనమని కాల్ లెటరు వచ్చింది. హైదరాబాదు వెళ్ళిరావాలంటే మాటలా? వాళ్ళ నాన్నని డబ్బడిగితే చిల్లిగవ్వలేదని కసిరికొట్టాడు. మనవాడికి పోస్టు మీద గట్టి నమ్మకముంది అందుకే నా దగ్గర కొచ్చాడు. వాడికి ఇవ్వడానికి నా దగ్గరేముంది? కాస్సేపు ఆలోచించి ఒక ఉచిత సలహా పారేసాను.

"ఇంతకు ఆసలహా ఏమిటో!" మరింత ఆసక్తి గనపరచింది జానకమ్మ.

"ఏముంది వెరీ సింపుల్ లుంగీ బనియను ధరించి జంగిట్లో రెండు కిలోలు వేరుసెనగపప్పు పోయించుకుని ట్రైన్లో అమ్ముకుంటూ హైదరాబాదు పొమ్మన్నాను. ఫల్లీలు అమ్ముకునే వాణ్ణి ఎవ్వరూ టిక్కట్టు అడగరన్నాను నా సలహాని తు.చ. తప్పకుండా అమలు జరిపాడు మధ్యలో టి. టి.సి. వస్తే "టైమ్‌పాస్‌కి వేడివేడి ఫల్లీలు తినండి సార్" అంటూ పిడికెడు సెనగపప్పు పొట్లం కట్టి అతడికిస్తే పొంగిపోయాడట.

ఇంటర్వ్యూలో సెలక్టయి ఉద్యోగంలో చేరేముందు నేనిచ్చినసలహాకినన్నెంతగా, అభినందించాడో మాటలలో చెప్పలేను. ఏదో రకంగా నావలన వాడికి మేలు జరిగినందుకు ఆ భగవతుడికి మనసులోనే జోహార్లర్పించాను.

"మీరిచ్చిన ఈ మాత్రం సలహాకి మీ పట్ల ఇంతవరకు కృతజ్ఞత కలిగివున్నాడంటే అది మీ స్నేహితుడి ఔన్నత్యాన్ని చాటుతుంది" అంది జానకమ్మ అతనిని కొనియాడుతున్నట్లుగా.

"సాన్నానికి రండి. వేడి నీళ్ళుసిద్ధం చేసాను" నారాయణ పిలుపుతో బాతురూము వైపు నడిచాడు ముకుందరావు.

**(4-9-88 ఆంధ్రపత్రిక ఆదివారం అనుబంధం)**